



# మనం

MANAM
చిత్తూరు । తిరుపతి
సోమవారం 22 జూన్ 2026
4 పేజీలు




## బిసి విద్యార్థులపై అక్రమ కేసులు తొలిగిస్తున్నందుకు మంత్రిలోకేష్ కి కృతజ్ఞతలు



పుంగనూరు జూన్ 21 మనం న్యూస్: పుంగనూరులో విద్యార్థి సంఘాల పోరాటానికి స్పందించిన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కి ప్రత్యేక ఒబిసివిఎస్ఎస్ ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు వెంకట్ యాదవ్ ధన్యవాదాలు తెపారు.పుంగనూరులోని నారాయణ విద్యాసంస్థల యాజమాన్యం విద్యార్థుల హక్కుల కోసం ప్రశ్నించిన బీసీ విద్యార్థి సంఘం నాయకులపై అక్రమంగా నమోదు చేసిన కేసుల విషయమై రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వెంటనే స్పందించి, వాస్తవాలను పరిశీలించి విద్యార్థి సంఘాల నాయకులపై నమోదు చేసిన కేసులను తొలగించేందుకు చర్యలు తీసుకోవడం హర్షణీయం.అయితే, పుంగనూరులోని నారాయణ విద్యాసంస్థల్లో ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ విద్యార్థులకు బలవంతంగా పుస్తకాలు, యూనిఫాంలు,ఇతర విద్యా సామగ్రిని విక్రయిస్తున్నారనే ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి, అక్రమాలు నిరూపితమైతే సంబంధిత విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని, అవసరమైతే ఆ సంస్థలను సీజ్ చేయాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ని మరొకసారి గట్టిగా కోరుతున్నాము.విద్య వ్యాపారం కాకూడదు. విద్యార్థులు, తల్లిదండ్రులు దోపిడీకి గురికాకుండా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని వెంకట్ యాదవ్ డిమాండ్ చేశారు




ఆరోగ్యకరమైన జీవనశైలికి

# యోగా ఒకే ఒక్క మార్గం

## శ్రీకాళహస్తి, ఎస్వీ జూ పార్క్ వంటి చారిత్రాత్మక ప్రాంతాలలో యోగా నిర్వహిస్తూ...

- అటు ఆరోగ్యాన్ని, ఇటు పర్యాటకాన్ని మన జిల్లాలో ఒకే వేదికపైకి తెచ్చాం:జిల్లా కలెక్టర్ డా ఎస్.వెంకటేశ్వర్
- అందరి జీవనవిధానంలో యోగా ఒక భాగం కావాలి:జిల్లాఎస్పీ ఎల్. సుబ్బరాయుడు



తిరుపతి, జూన్ 21,మనం న్యూస్:ఆరోగ్యకరమైన జీవనశైలికి యోగా ఒక్కటే మార్గమని, మారుతున్న జీవనశైలి ఆహారపు అలవాట్ల ద్వారా కలిగే రుగ్మతల నుండి ఉపశమనం పొందాలంటే యోగాభ్యాసం తప్పనిసరి అని జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ పేర్కొన్నారు.ఆదివారం 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవంలో భాగంగా స్థానిక ఎస్వీ యూనివర్సిటీ తారకరామారావు స్టేడియంలో నిర్వహించిన జిల్లా స్థాయి యోగాంధ్ర కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ముందుగా ఈ కార్యక్రమాన్ని జిల్లాఎస్పీ ఎల్. సుబ్బరాయుడు,జాయింట్ కలెక్టర్ ఆర్ .గోవిందరావు, తిరుపతి ఎస్వీ ,శ్రీ పద్మావతి మహిళా యూనివర్సిటీల వైస్ ఛాన్సిలర్లు ప్రొ. నరసింహారావు, ప్రొ. ఉమ,రాష్ట్ర యాదవ కార్పొరేషన్ ఛైర్మన్ నరసింహ యాదవ్,జిల్లా బిజెపి అధ్యక్షులు సామంచి శ్రీనివాస్,డిఆర్ఓ జి.నరసింహులతో కలసి జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న అందరితో సమాజ హితం కోసం బాధ్యతగా వ్యవహరిస్తామని జిల్లా కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు.\ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా, యోగా ఆవశ్యకత విశ్వవ్యాప్తం చేసేలా భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రతి జూన్ 21 న అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహిస్తున్నారని తెలిపారు. ఇందులో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని, గతేడాది యోగాంధ్ర కార్యక్రమానికి సంబంధించి మూడు గిన్నిస్

2లో

## ఎమ్మెల్యే డాక్టర్ వి.ఎం. థామస్ ని కలిసిన మండల పార్టీ అధ్యక్షులు గురుసాల కిషన్




వెదురు కుప్పం జూన్ 21 మనం న్యూస్: వెదరుకుప్పం మండలం తెలుగుదేశం పార్టీ నూతన అధ్యక్షులుగా నియమితులైన గురుసాల కిచెన్ చంద్ యాదవ్ గంగాధరనెల్లూరు శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ డాక్టర్ థామస్ ను కలిసి తనను మండల పార్టీ అధ్యక్షుడిగా నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.ఐవిఆర్ మండల పార్టీ అధ్యక్ష పదవికి రాష్ట్ర పార్టీ ముగ్గురు పేర్లతో సర్వే నిర్వహించగా అందలో అత్యధిక శాతం గురుసాల కిషన్ చంద్ యాదవ్ కు జైకొట్టడంతో మండల పార్టీ అధ్యక్షులుగా నియమిస్తూ శనివారం వారం రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు ప్రకటించారు. ఈసందర్భంగా గంగాధరనెల్లూరు నియోజకవర్గ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ డాక్టర్ వి.ఎం థామస్ ని మర్యాదపూర్వకంగా కలిసి ఘణంగా సన్మానించి కృతజ్ఞతలు తెలియజేసిన గురుసాల కిషన్ చంద్,ఎమ్మెల్యే ను కిషన్ తోపాటు నియోజకవర్గ వాణిజ్య విభాగ అధ్యక్షులు బట్టే చాణిక్య ప్రతాప్, నియోజకవర్గ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు మరకాలకుప్పం సుధాకర్, పార్టీ సీనియర్ నాయకులు సువ్వాల ముని రాజారెడ్డి, యువ నాయకులు బోడిరెడ్డి మోహన్ రెడ్డి పుల్లూరు మధుసూదన్ రెడ్డి.


## ఎస్వీ ప్రాణదానం ట్రస్ట్‌కు రూ.కోటి విరాళం



తిరుపతి(టిటిడి),జూన్ 21, మనం న్యూస్:టీటీడీ ఆధ్వర్యంలో నిరుపేద రోగులకు ప్రాణదాతగా సేవలందిస్తున్న శ్రీ వేంకటేశ్వర ప్రాణదానం ట్రస్ట్‌కు హైదరాబాద్‌లోని షేక్‌పేట్ శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ వ్యవస్థాపకులు, చైర్మన్ అన్నే శ్రీనివాసరావు రూ.1 కోటి విరాళాన్ని అందజేశారు.ఈ మేరకు విరాళానికి సంబంధించిన డిడిని ఆదివారం తిరుపతిలోని టీటీడీ ఈవో నివాస కార్యాలయంలో టీటీడీ ఈవో ముద్దాడ రవిచంద్ర కు అందించారు.ఈ సందర్భంగా ఎస్వీ ప్రాణదానం ట్రస్ట్‌కు ఉదారంగా రూ.కోటి విరాళం అందించిన దాత అన్నే శ్రీనివాసరావును ఈవో అభినందించి, వారి సేవాభావాన్ని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు ఎన్. సదాశివరావు, దాత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## టీటీడీలో ఆరోగ్యానంద కార్యక్రమం

- యోగాంధ్ర యోగా దినోత్సవం.



తిరుపతి మే 21 మనం న్యూస్ : తిరుమల తిరుపతి దేవస్థానం టీటీడీ యోగానంద కార్యక్రమంలో స్థానిక యోగ బృందాల చే యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆదివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా తిరుపతిలోని టీటీడీ ఏడీ బిల్డింగ్ మైదానంలో ఘనంగా యోగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం టీటీడీ ఈవో ముద్దాడ రవిచంద్ర ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ ఉద్యోగులు, విద్యార్థులు, వారి కుటుంబ సభ్యులు స్థానిక పతాంజలి మరియు యోగ బృందాలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు ప్రసంగిస్తూ యోగాభ్యాసాల ద్వారా ఆరోగ్యంపై అవగాహన కల్పించిన అధికారులు, యోగతో శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ పార్క్ పతాంజలి యోగ బృందం సభ్యులు జగన్నాథం షేర్ శాసనాన్ని సుమారు 30 నిమిషాల పాటు ప్రదర్శించి ప్రసంగించారు . మానవ జీవితానికి యోగ ఒక నిత్యవసరమని ఆరోగ్యవంతంగా మానవులు జీవన విధానాన్ని సాగించాలంటే యోగా తప్పనిసరి అని యోగ ప్రతి మనిషి దినచర్యలోనూ ఒక భాగంగా సుమారు ఒక గంట పాటు యోగాను చేయాలని ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలంటే యోగ అవసరమని పలువురు ప్రసంగించారు ఈ కార్యక్రమంలో తిరుపతిలో ఉన్నటువంటి యోగాశాలలో సభ్యులందరూ మరియు టీటీడీ ఉద్యోగస్తులు అలాగే వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.




## పార్కులో పతాంజలి బృందం యోగాసనాలు

- ప్రపంచ యోగా దినోత్సవం.

తిరుపతి మే 21 మనం న్యూస్ : ప్రకాశం మున్సిపల్ పార్కులో పతాంజలి యోగ బృందం వందమంది చే యోగాసనాల కార్యక్రమాన్ని నిర్వహించారు . ఆదివారం స్థానిక కపిల్ తీర్థం మార్గంలో ఉన్న ప్రకాశం మున్సిపల్ పార్కులో పతాంజలి యోగ బృందం సభ్యులచే ప్రపంచ యోగా దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తూ అందరికీ యోగాసనాలు అవసరమని తలపెట్టిన ప్రపంచ యోగా దినోత్సవ కార్యక్రమాన్ని పార్కులో పతాంజలి యోగ బృందం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారని మున్సిపల్ పార్క్ అసోసియేషన్ యోగ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పతాంజలి యోగ ప్రభాకర్ గురువు శిష్య బృందం హరి, రవి ,ఈశ్వర్, వేణుగోపాల్, కృష్ణంరాజు, కుమార్ , భాస్కర్, చంద్రశేఖర్, రంజిత్, మరియు మహిళా యోగ బృందం ఉమా, కవిత, రమ్య, రాజేశ్వరి , దేవి, సావిత్రిమ్మ తులసమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## అవిలాల భూమిపై చేసిన ఆరోపణలు అవాస్తవాలు

- రిజిస్ట్రేషన్ పత్రాలతో నిజాలు వెల్లడించిన భూ యజమానులు
- రాజశేఖర్ రాజు, చిట్టిబాబు




తిరుపతి, ప్రెస్ క్లబ్ జూన్ 21 మనం న్యూస్ : అవిలాల భూమిపై చేసిన ఆరోపణలు అవాస్తవమని ఆ భూమి సంబంధిత యజమానులు రిజిస్ట్రేషన్ పత్రాలతో నిజా నిజాలను తెలియజేస్తున్నామని ఆ భూమి రిజిస్ట్రేషన్ పత్రాలను యజమానులు రాజశేఖర్ రాజు, చిట్టిబాబు రిజిస్ట్రేషన్ పత్రాలుగా చూపారు . తిరుపతి పరిధిలోని అవిలాల రెవెన్యూ గ్రామ సర్వే నంబర్ 476/1లో ఉన్న 3 ఎకరాల 17 సెంట్ల భూమికి సంబంధించి ఇటీవల కొందరు చేస్తున్న ఆరోపణల్లో ఎలాంటి వాస్తవాలు లేవని భూ యజమానులు రాజశేఖర్ రాజు, చిట్టిబాబు స్పష్టం చేశారు. ఈ మేరకు వారు తిరుపతి ప్రెస్ క్లబ్‌లో మీడియా సమావేశం నిర్వహించి తమ వద్ద ఉన్న రిజిస్ట్రేషన్ పత్రాలు, సంబంధిత ఆధారాలను విలేకరుల ముందు ఉంచారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వనజా మరియు ఆమె భర్త ఇటీవల చేసిన ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని తెలిపారు. తాము ఈ భూమిని చట్టబద్ధమైన వారసుల ద్వారా పక్కా రిజిస్ట్రేషన్ చేసుకుని కొనుగోలు చేశామని, అందుకు సంబంధించిన అన్ని ధ్రువపత్రాలు తమ వద్ద ఉన్నాయని వివరించారు. భూమి యాజమాన్యానికి సంబంధించిన పూర్తి రికార్డులను పరిశీలించిన తర్వాతే కొనుగోలు ప్రక్రియ చేపట్టినట్లు పేర్కొన్నారు.అలాగే ఈ వ్యవహారానికి రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు లేదా ఇతర ప్రభావశీల వ్యక్తులతో ఎటువంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. కొందరు ఉద్దేశపూర్వకంగానే తప్పుడు ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. భూమికి సంబంధించిన అన్ని లావాదేవీలు చట్టబద్ధంగానే జరిగాయని, అవసరమైతే సంబంధిత అధికారుల ఎదుట కూడా పూర్తి ఆధారాలను సమర్పించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు.భూమిపై వస్తున్న ఆరోపణలను ప్రజలు నమ్మవద్దని, వాస్తవాలను తెలుసుకున్న తర్వాతే స్పందించాలని భూ యజమానులు కోరారు.



## నీట్ పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ

- ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు ఐపీఎస్., గారు
- విధుల్లో ఉన్న పోలీసు అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేసిన జిల్లా ఎస్పీ.
- అభ్యర్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్ష రాసేలా సమన్వయంతో పనిచేయాలని సూచన.

తిరుపతి, జూన్ 21: నీట్ పరీక్షల నిర్వహణ నేపథ్యంలో తిరుపతి జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు ఐపీఎస్., గారు జిల్లాలోని పలు పరీక్షా కేంద్రాలను సందర్శించి భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో చేపట్టిన బందోబస్తు చర్యలు, ట్రాఫిక్ నియంత్రణ, అభ్యర్థులకు కల్పిస్తున్న సౌకర్యాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా

2లో

## గర్భిణీ స్త్రీలకు మరియు గర్భసంచి వైద్యములో కలుగు మార్పులు పై అవగాహన కార్యక్రమం.




తిరుపతి,జూన్ 21,మనం న్యూస్: అదనపు వైద్య విద్య సంచాలకులు మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ జి.రవి ప్రభు ఆధ్వర్యంలో, డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం వారి సూచనల మేరకు ప్రసూతి ఆసుపత్రిలో ఒక్కరోజు గర్భిణీ స్త్రీల కు కలుగు వివిధ ఆరోగ్య సమస్యలపై ఒక్కరోజు కార్యశాల.పోస్ట్ గ్రాడ్యుయేట్ ప్రసూతి వైద్య విద్యార్థిని, విద్యార్థులకు జోనల్ (కంటిన్యూ మెడికల్ ఎడ్యుకేషన్), నిరంతర వైద్య విద్య కార్యక్రమం జరిగినది.ఇందులో గయానకాలజీ మరియు గర్భిణీ స్త్రీ లకు మరియు గర్భసంచి వైద్యంలో ఉన్న అధునాతన హార్మోన్ వైద్యములు,వాటి ఉపయోగములు గురించి పోస్ట్ గ్రాడ్యుయేట్ వైద్య విద్యార్థులకు విశదీకరిం చడం జరిగినది.అధునాతన వైద్యం గురించి వివిధ పద్ధతులు, మెలకువలు అనుభవజ్ఞులైన ప్రసూతి ఆచార్యుల ద్వారా వారికి కార్యశాల నిర్వహించడం జరిగినది.ఇలాంటి కారుశాలల వలన పోస్ట్ గ్రాడ్యుయేట్ వైద్య విద్యార్థులు, పేద రోగులకు నూతన వరవడితో వైద్యం అందించి శాస్త్ర చికిత్సలు లేని వైద్యాన్ని తీసుకురావడానికి అనువైన పద్ధతులు గురించి వివరించడం జరిగింది.దీనివలన వైద్య విద్యార్థులు, అనుభవజ్ఞులైన వైద్య అధ్యాపకులు చేత మెరుగైన వైద్యం నేర్చుకుని, రాబోవు తరాలకు ఉత్తమ మైన, వైద్యులు గా వైద్య సేవలు అందించడం కొరకు ఇలాంటి ప్రసూతి వైద్య కార్యశాలలు ఎంతైనా అవసరం ఉంటుందని కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు.ఈ కార్యక్రమం లో వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ వెంకటేశ్వర్లు , డాక్టర్ సత్యనారాయణ మూర్తి , ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి సూపరింటెండెంట్, విభాగ అధిపతి డాక్టర్ జి. ప్రమీల దేవి ,కుప్పం పి ఈ ఎస్ కళాశాల, ఫాతిమా వైద్య కళాశాల, కడప, అపోలో వైద్య కళాశాల, చిత్తూరు అపోలో వైద్య కళాశాల, నుండి ప్రొఫెసర్స్, అసోసియేట్ ప్రొఫెసర్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్స్, పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు, విద్యార్థినిలు, తదుతరులు, పాల్గొన్నారు.

## శ్రీనివాసుని దర్శించుకున్న బొజ్జల రిషితా రెడ్డి.



శ్రీకాళహస్తి, జూన్ 21,మనం న్యూస్. కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వరస్వామి వారిని దర్శనార్థం స్వగ్రామం ఊరందూరు నుంచి కాలినడకన తిరుమలకు బయలుదేరిన బొజ్జల రిషితా రెడ్డి విజయవంతంగా తిరుమల చేరుకుని స్వామివారిని ద ర్శిం చు కు న్నా రు . ఈ సందర్భంగా బొజ్జల బృందమ్మ , మహిళా నాయకులు, అభిమానులు, కూటమి,పార్టీ నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వరస్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.



## మండలం అంతటా ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

శాంతిపురం మండలం జూన్ 21 మనం న్యూస్ఆదివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశముల మేరకు మండలము నందు అంతర్జాతీయ యోగా దినోత్సవం విజయవంతమైనదని ఎంపీడీవో ఏపీఆర్ కుమార్ తెలిపారు.ఈ సందర్భంగా పలువురు ప్రసంగిస్తూ యోగాభ్యాసాల ద్వారా ఆరోగ్యంపై అవగాహన కల్పించిన అధికారులు, యోగతో శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని తెలిపారు. మానవ జీవితానికి యోగ ఒక నిత్యవసరమని ఆరోగ్యవంతంగా మానవులు జీవన విధానాన్ని సాగించాలంటే యోగా తప్పనిసరి అని యోగ ప్రతి మనిషి దినచర్యలోనూ ఒక భాగంగా సుమారు ఒక గంట పాటు యోగాను చేయాలని ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలంటే యోగ అవసరమని పలువురు ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో సుమారు 13432 మంది పాల్గొన్నారని వీరికి 114 కేంద్రాలలో 340 మంది శిక్షకుల ద్వారా స్వర్ణ గ్రామ సిబ్బంది ఆధ్వర్యములో యోగా కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించినట్లు ఈ కార్యక్రమంలో ప్రజలు, యువకులు, మహిళలు, విద్యార్థులు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేశారని ఎంపిడివో తెలిపారు మండల స్థాయి ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్థాయి ప్రజాప్రతినిధులు,నాయకులు మరియు మండల, గ్రామస్థాయి అధికారులకు ఎంపీడీవో ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగస్వాములై విజయవంతం చేసిన పత్రిక విలేకరులకు మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

## ఎంజీఎం స్కూల్లో ఇంటర్నేషనల్ యోగ డే.



శ్రీకాళహస్తి, జూన్ 21,మనం న్యూస్. ఎం జి ఎం స్కూల్ ఆధ్వర్యంలో ఆదివారం యోగా డే ని నిర్వహించారు.ఎంజీఎం గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ గుడ్లూరు మయూర్ మాట్లాడుతూ యోగాసనాలు, ప్రాణాయామం ధ్యానం చేయడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుందని, ముఖ్యంగా దీర్ఘకాలిక కీళ్ల నొప్పులు, మధుమేహం వంటి సమస్యల నుంచి ఉపశమనం పొందవచ్చన్నారు. కార్యక్రమంలో ఎంజిఎం స్కూల్ హెడ్మాస్టర్ మునిరత్నం నాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.

## అన్నదాత సుఖీభవ పథకం పై రైతులకు అవగాహన.

బుచ్చినాయుడు కండ్రిగ, జూన్ 20,మనం న్యూస్.అన్నదాత సుఖీభవ పథకం పై సూలూరుపేటఎఫ్ ఇ డి ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.సమావేశంలో రైతులకు పథకం ముఖ్య ఉద్దేశ్యం, అర్హత ప్రమాణాలు, పథకం ద్వారా లభించే ప్రయోజనాలను వివరించారు. రైతులకు అందుబాటులో ఉన్న వివిధ రకాల సబ్సిడీలు, వాటిని పొందే విధానం మరియు అవసరమైన పత్రాల పై వివరించారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని వ్యవసాయ వ్యయాలను తగ్గించుకోవడం, ఆదాయాన్ని పెంచుకోవడం పై రైతులకు అవగాహన కల్పించారు.

## తొట్టంబేడులో ఘనంగా యోగా దినోత్సవం.



తొట్టంబేడు, జూన్ 21, మనం న్యూస్. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'యోగాంధ్ర' కార్యక్రమం శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఉత్సాహంగా కొనసాగుతోంది. ఇందులో భాగంగా ఆదివారం ఉదయం తొట్టంబేడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో 'యోగాంధ్ర' కార్యక్రమంనిర్వహించారు. శ్రీకాళహస్తి నియోజకవర్గ ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి సూచనలు, తొట్టంబేడు మండల టీడీపీ అధ్యక్షుడు రావెళ్ల మునిరాజ నాయుడు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఉదయం 6 గంటల నుంచే పాఠశాల ప్రాంగణానికి పెద్ద సంఖ్యలో ప్రజలు, విద్యార్థులు, అధికారులు తరలివచ్చి యోగాసనాలు వేశారు.ఈ కార్యక్రమానికి తంగేళ్లపాలెం సింగిల్ విండో సహకార బ్యాంకు చైర్మన్ భాస్కర్ ముదిరాజ్,మండల ప్రధాన కార్యదర్శి చిల్లకూరు మణి,మండల ఎంపీడీవో సురేంద్రనాథ్,డిప్యూటీ ఎంపీడీవో భార్గవ్,పంచాయతీ కార్యదర్శి హరిప్రియ,స్కూల్ ఉపాధ్యాయులు సచివాలయ సిబ్బంది హాజరయ్యారు.వీరితో పాటు,స్కూల్ ఛైర్మన్ తొట్టంబేడు అయ్యప్ప, వెంకటేష్, ముని, చిల్లకూరు భార్గవ కుమార్, చంద్రబాబు, భూపాల్, తొట్టంబేడు బాబు, తొట్టంబేడు సుబ్రమణ్యం, రవి తేజ తదితరులు పాల్గొని యోగాసనాలు వేశారు.

## యోగా ఒకే ఒక్క మార్గం

(మొదటి పేజీ తరువాయి)

వరల్డ్ రికార్డులను సొంతం చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ సంవత్సరం కూడా అదే రీతిలో గత రెండు వారాల నుండి యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించుకుంటున్నామన్నారు. యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ప్రజలందరినీ భాగస్వామ్యం చేసి ప్రతి ఒక్కరి జీవితంలో యోగ ఒకభాగం అయ్యేలా అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ ఏడాది యోగాంధ్రలో "యోగ ఫర్ హెల్తీ ఏజింగ్ "థీమ్ గా ఎంచుకు మనిషి అవలంభిస్తున్న, జీవన శైలి, ఆహారపు అలవాట్ల కారణంగా ఎదుర్కొంటున్న మానసిక, శారీరిక రుగ్మతల నుండి ఉపశమనం కలిగించేలా, మనిషి జీవించినంత కాలం ఆరోగ్యంగా బ్రతికేలా యోగ తోడ్పడుతుందన్నారు. అందరి జీవనవిధానంలో యోగా ఒక భాగం కావాలని,యోగా ద్వారా ఒక క్రమశిక్షణ గల సమాజం ఏర్పడుతుందని జిల్లా ఎస్పీ. ఎల్.సుబ్బరాయుడు పేర్కొన్నారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో యోగాను తప్పనిసరిగా అభ్యసించాలన్నారు. యోగా ద్వారా సమాజంలో సానుకూల, ఆరోగ్యకర దృక్పథం అలవడాలన్నారు.యువత విలాస వస్తువులకు లోను కాకుండా సామాజిక రుగ్మతల నుండి బయటపడాలన్నారు. ప్రతి ఒక్కరూ యోగాని పాటించి మంచి సమాజాన్ని ఏర్పరచడానికి సహకరించాలన్నారు.

## నీట్ పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ

విధుల్లో ఉన్న పోలీసు అధికారులు, సిబ్బందితో మాట్లాడిన ఎస్పీ గారు పరీక్షల నిర్వహణలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులపై ప్రత్యేక నిఘా ఉంచాలని, భద్రతా ప్రమాణాలను కచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు.అభ్యర్థులు మరియు వారి తల్లిదండ్రులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా కేంద్రాల వద్ద ట్రాఫిక్‌ను సమర్థవంతంగా నియంత్రించాలని, అత్యవసర పరిస్థితుల్లో వేగంగా స్పందించాలని సూచించారు. పరీక్షా సమయాల్లో ప్రశాంత వాతావరణం నెలకొనేలా సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుంటూ విధులు నిర్వహించాలని ఎస్పీ గారు పేర్కొన్నారు.

# ప్రతిరోజు యోగ సాధన చేసి ఆరోగ్యవంతంగా జీవిద్దాం

- జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్
- యోగాతో శారీరక, మానసిక ఆరోగ్యం సాధ్యం :చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్
- యోగాను నిత్య జీవితంలో ఒక భాగం కావాలి: పూతలపట్టు ఎమ్మెల్యే కలికిరి మురళి మోహన్







చిత్తూరు, జూన్ 21 మనం న్యూస్: ప్రతిరోజు యోగ సాధన చేసి ఆరోగ్యవంతంగా జీవిద్దామని జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్తెలిపారు.శనివారం జిల్లా టూరిజం శాఖ, భారత ప్రభుత్వ ఆయుష్, ఆధ్వర్యంలో 12 వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా స్థాయి యోగాంధ్ర కార్యక్రమాన్ని పివి కే ఎన్ గ్రౌండ్ ఆవరణలో నిర్వహించడం జరిగింది. జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, చిత్తూరు, పూతలపట్టు ఎమ్మెల్యే లు గురజాల జగన్ మోహన్, కలికిరి మురళి మోహన్ లు ముఖ్య అతిథిలుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి 12 వ అంతర్జాతీయ యోగా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం యోగా శిక్షకులు జి.శ్రీనివాసులు నాయుడు, బాబు నాయుడు ఆధ్వర్యంలో దాదాపు ఒక గంట పాటు నిర్వహించిన యోగా కార్యక్రమంలో అందరూ యోగాసనాలు వేయడం జరిగింది. అనంతరం ఓం సర్వే భంవతు సుఖినః సర్వే సంతు నిరామయా సర్వే భద్రాణి పశ్యంతు మా ఖశ్చిత్ దుఃఖ భాగ్బవేత్ ఓం శాంతి శాంతి శాంతిః అనే యోగా మంత్రంతో కార్యక్రమాన్ని ముగించారు.అనంతరం జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ యోగాను కేవలం ఒక కార్యక్రమంగా కాకుండా జీవితాంతం ఆచరించే ఆరోగ్యకరమైన జీవన విధానంగా ప్రతి ఒక్కరూ స్వీకరించాలని జాయింట్ తెలిపారు. యోగా వలన కలిగే లాభాలను ప్రజలకు వివరించారుజిల్లాలో గత రెండు వారాలుగా నిర్వహించిన యోగాంధ్ర-2026 శిక్షణా కార్యక్రమాలు, అవగాహన సదస్సులు, యోగా పోటీలు, ప్రత్యేక థీమ్ ఆధారిత కార్యక్రమాలు, యోగా గురువుల కృషి ఫలితంగా ప్రజల్లో యోగాపై విశేష చైతన్యం ఏర్పడిందని ఆయన తెలిపారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని, యోగాంధ్ర-2026 కార్యక్రమాలను విజయవంతం చేయడంలో విశేష కృషి చేసిన ప్రజాప్రతినిధులు, యోగా గురువులు, ఆయుష్ శాఖ అధికారులు, క్రీడా శాఖ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు, స్వచ్ఛంద సేవకులు, విద్యాసంస్థలు,పాల్గొన్న ప్రతి ఒక్కరినీ జిల్లా జాయింట్ కలెక్టర్ అభినందించారు.

అనంతరం చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ మాట్లాడుతూ యోగా సాధన ద్వారా శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతత ఏకాగ్రత ఆత్మవిశ్వాసం పెంపొందుతాయన్నారు. ప్రస్తుత వేగవంతమైన జీవనశైలిలో ప్రతి ఒక్కరూ రోజువారి జీవితంలో కొంత సమయాన్ని యోగా కోసం కేటాయించాలన్నారు. అప్పుడే మన ఆరోగ్యాన్ని మనం కాపాడుకోగలమని తెలిపారు. యోగాను అలవాటు చేసుకోవడం ద్వారా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి తోడ్పడుతుందన్నారు.పూతలపట్టు ఎమ్మెల్యే కలికిరి మురళి మోహన్ మాట్లాడుతూ దేశంలో గడిచిన 11 సంవత్సరాలుగా జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఉద్యమంలా నిర్వహించుకుంటున్నామని, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ ఉద్యమాన్ని ముందుండి నడిపిస్తున్నారని పేర్కొన్నారు. ఇద్దరూ నిత్యం యోగ ఆచరిస్తారని అదే ఈ ఇరువురు దార్శనిక నేతల ఆరోగ్య రహస్యమని పేర్కొన్నారు. వారి ఆదర్శంగా ప్రతి ఒక్కరూ యోగా నిత్యం ఆచరించి స్వస్థ భారత్, ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ ఆశయాలను సాకారం చేయాలని కోరారు.యోగ కేవలం శారీరక దృఢత్వానికే కాకుండా సంపూర్ణ మానసిక ప్రశాంతతకు దోహదపడుతుందన్నారు. యోగ రక్త ప్రసరణ మెరుగుపడేందుకు, గుండె ఆరోగ్యంగా ఉంచుకునేందుకు యోగ ఎంతగానో సహాయ పడుతుందన్నారు. యోగా, నడక, సరైన ఆహార నియమాలు పాటిస్తే ఆరోగ్యంగా ఉండవచ్చని పేర్కొన్నారు.రోజువారీ జీవితంలో ఒత్తిడులు ఉన్నప్పటికీ ఆరోగ్యం కోసం యోగాను అలవాటు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థుల నుంచి వృద్ధుల వరకు అందరిలో యోగాపై అవగాహన కలిగి ప్రశాంతంగా జీవనం గడపాలని తెలిపారు. యోగాంధ్ర అనేది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఒక పెద్ద యోగా ప్రచార కార్యక్రమం. ప్రజలందరిలో యోగా పట్ల అవగాహన ఆరోగ్యాన్ని పెంచడమే దీని ముఖ్య ఉద్దేశం. యోగ కొత్తది ఏమీ కాదు మన పూర్వీకులు గతంలో చేసేవారు. మనం కూడా యోగాన్ని చేసుకుంటూ మన ఆరోగ్యం మన చేతుల్లో ఉంచుకోవాలన్నారు. యోగ అనేది సంపూర్ణ ఆరోగ్యం మరియు క్రమశిక్షణ అందించే అద్భుతమైన జీవన విధానమన్నారు. అనంతరం యోగాలో ప్రతిభ కనపరిచిన బాల బాలికలకు జిల్లా జాయింట్ కలెక్టర్, చిత్తూరు, పూతలపట్టు ఎమ్మెల్యేలు, టూరిజం అధికారి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందజేశారు. యోగా డిస్టిక్ లెవెల్ లో నిర్వహించిన వారిలో సోలో యోగ జూనియర్స్ మేల్ లో జడ్పీ హైస్కూల్ లక్కనపల్లి బైరెడ్డిపల్లి మండలానికి చెందిన హర్షవర్ధన్ అందుకున్నారు. రెండవది సోలో యోగ జూనియర్ ఫిమేల్ కి సంబంధించి పిఎంసి గర్ల్స్ హై స్కూల్ కుప్పం తేజశ్రీ అందుకున్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం పూతలపట్టు నుండి పూర్ణచంద్ర లక్ష్మణ్ ధనుష్ భాను ప్రకాష్ లు అవార్డు లను అందుకున్నారు. అనంతరం ఈ కార్యక్రమానికి సంబంధించిన అధికారులకు మోమెంటో లను అందజేశారు.ఈ కార్యక్రమంలో , డి ఆర్ ఓ కె.మోహన్ కుమార్, ఆర్డీవో శ్రీనివాసులు, చూడ చైర్మన్ కటారి హేమలత, స్పోర్ట్స్ అధికారి బి.ఉదయ్ భాస్కర్, ఆయుష్ నోడల్ ఆఫీసర్ గోవిందప్ప, టూరిజం ఆఫీసర్ ఎఎం.నరేంద్ర కుమార్, టూరిజం మేనేజర్ గౌరీ, యోగ గురువులు బాబు నాయుడు శ్రీనివాసులు నాయుడు, ఆయుష్ యోగ ట్రైనర్స్ రాజేంద్ర నాయుడు ఎం మురళీమోహన్, కె.హేమలత, డి. అనురాధ, ఆయుష్ మెడికల్ ఆఫీసర్ డా. జగదీశ్, డా.తులసి యోగ వర్క్ ఇంచార్జ్, డా అస్మా అనుజ్, యోగ రిజిస్ట్రేషన్ ఇంచార్జ్, పి ఓ ఎస్ ఎస్ ఏ వెంకటరమణ, డిటిసిఓ, డిఎం అండ్ హెచ్ ఓ డా. నాగ శశిభూషణ్ రెడ్డి, డి ఎల్ డి ఓ, డిఎస్ డిఓ, సిపిఓ, డిఈఓ, జిల్లా అధికారులు, డి ఆర్ డి ఏ పిడి, డ్వామా పిడి, ఐ సి డి ఎస్ పి డి, జిల్లా అధికారులు, ఎంపీడీవో, ఎంఈఓ, ఉపాధ్యాయులు, యోగ మాస్టర్లు, వైద్య ఆరోగ్య శాఖాధికారులు, ఆశా వర్కర్లు, విద్యార్థినీ విద్యార్థులు సీనియర్ సిటిజన్ లతో కలసి పాల్గొన్నారు.

# యోగతో శారీరక దృఢత్వం - మానసిక వికాసం - అంతరంగ ప్రశాంతత

- ప్రతిరోజూ యోగను దినచర్యలో భాగం చేసుకోవాలి : టిటిడి ఈవో ముద్దాడ రవిచంద్ర





తిరుపతి(టిటిడి),జూన్ 21, మనం న్యూస్:అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా టిటిడి పరిపాలనా భవనం వెనుకనున్న పరేడ్ మైదానంలో ఆదివారం ఘనంగా నిర్వహించిన యోగ కార్యక్రమంలో టిటిడి ఈవో ముద్దాడ రవిచంద్ర పాల్గొని యోగ ప్రాముఖ్యతను వివరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతిరోజూ యోగాభ్యాసం చేయడం ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక వికాసం, ప్రశాంతతను పెంపొందించుకోవచ్చని తెలిపారు. శ్రీవారి సేవలో నిత్యం నిమగ్నమై లక్షలాది మంది భక్తులకు సేవలందించే టిటిడి ఉద్యోగులు యోగను అలవర్చుకుంటే ఆరోగ్యవంతమైన, ఆనందమయమైన జీవితం గడపడంతో పాటు వారి కుటుంబాల్లోనూ సంతోషం వెల్లివిరుస్తుందన్నారు.గత 14 రోజులుగా క్రమశిక్షణతో యోగ సాధన చేసిన ఉద్యోగులు, సిబ్బందిని ఈవో ప్రత్యేకంగా అభినందించారు. తాను కూడా ఒకప్పుడు బలవంతంగా యోగ ప్రారంభించినప్పటికీ, అది క్రమంగా అలవాటై ఆరోగ్యవంతమైన జీవనశైలికి దారి తీసిందని తన అనుభవాన్ని పంచుకున్నారు.

**14 రోజుల యోగ శిక్షణకు విశేష స్పందన**

టిటిడి జేఈవో డా. ఎ. శరత్ మాట్లాడుతూ, గతంలో అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని ఒక రోజు మాత్రమే నిర్వహించేవారని, ఈవో శ్రీ ముద్దాడ రవిచంద్ర ఆదేశాల మేరకు జూన్ 7 నుండి 21 వరకు 14 రోజుల పాటు టిటిడి సంస్థల్లో విస్తృత స్థాయిలో యోగ శిక్షణ కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. ఉద్యోగులందరూ ఇదే స్ఫూర్తితో యోగను నిత్యజీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు.'ధ్యాన మూలమిదం జగత్' సీడీ, పుస్తకావిష్కరణ, స్విమ్స్ వారు రూపొందించిన బ్రోచర్ ను టిటిడి ఈవో ఆవిష్కరించారు. కార్యక్రమానికి ముందు పూజా కార్యక్రమం, జ్యోతి ప్రజ్వలనతో యోగ దినోత్సవాన్ని ప్రారంభించారు. అనంతరం "ధ్యాన మూలమిదం జగత్", "యోగ – ఒక పరిచయం" సీడీ మరియు పుస్తకాన్ని ఈవో ఆవిష్కరించారు. ఈషా ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన యోగాసనాలను అధికారులు, సిబ్బంది, విద్యార్థులు సమిష్టిగా అభ్యసించారు.గత 14 రోజుల యోగ శిక్షణలో ప్రతిభ కనబరిచిన అధికారులు, ఉద్యోగులు, విద్యార్థులకు ఈవో ప్రశంసా పత్రాలు అందజేశారు. టిటిడి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి పీఆర్వో (ఎఫ్ఏసీ) కుమారి నీలిమ వ్యాఖ్యాతగా వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యులు నన్నపనేని సదాశివరావు, హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఇన్‌చార్జి కార్యదర్శి డా. మేడసాని మోహన్, సీవీఎస్వో కె.వి. మురళీకృష్ణ, స్విమ్స్ డైరెక్టర్ డా ఆర్వీ కుమార్, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# స్విమ్స్ లో ఘనంగా 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం



శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) యూనివర్శిటీ మరియు సిద్ధ క్లినికల్ రీసెర్చ్ యూనిట్ తిరుపతి వారి సంయుక్త ఆధ్వర్యంలో శ్రీ పద్మావతి మహిళా వైద్య కళాశాల ప్లేగ్రౌండ్ నందు 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని 21.06.2026వ తేది ఆదివారం ఉ|| 6.30 గం||లకు యోగా దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డా|| రామ్ గారు తెలియజేశారు.ఈ సందర్భంగా స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డా|| ఆర్.వి.కుమార్ గారు మాట్లాడుతూ 2014 సం||లో ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీలో భారతదేశ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడి గారు అంతర్జాతీయ యోగా దినోత్సవంను ప్రవేశపెట్టారు. అప్పటి నుండి ప్రతి సంవత్సరం జూన్ 21వ తేదిన యోగా దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని, టిటిడి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యోగా దినోత్సవంను పురస్కరించుకొని స్విమ్స్ లో ప్రతిరోజు 500 నుంచి 550 మంది 9 ప్రాంతాలలో యోగాను నిర్వహించడం జరిగిందని తెలిపారుస్విమ్స్ మెడిసిన్ విభాగం ఆధ్వర్యంలో ఇంటిగ్రేటెడ్ యోగా థెరపిని స్విమ్స్ శ్రీ పద్మావతి హాస్పిటల్ ఓ.పి.డి నందు ప్రతి గురువారం మధ్యాహ్నం 12 గంటల నుంచి 1:00 వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. టిటిడి ఆధ్వర్యంలో యోగా కార్యక్రమాల్లో పాల్గొన్న స్విమ్స్ సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సంవత్సరం థీమ్ Yoga for Healthy Ageing* అనే ఆరోగ్యకరమైన వృద్ధాప్యం కోసం యోగా* ఈ ఇతివృత్తం, వ్యక్తులు వయసు పైబడే కొద్దీ చలనశీలత, జ్ఞానాత్మక ఆరోగ్యం, శారీరక బలం మరియు భావోద్వేగ శ్రేయస్సును కాపాడుకోవడానికి యోగాను జీవితకాల సాధనగా జరుపుకుంటున్నామన్నారు. ప్రతి ఒక్కరూ యోగా సాధన మన దైనందిన జీవితంలో అలవర్చుకోవడం ద్వారా శారీరక, మానసిక ఒత్తిడిని జయించి దృడంగా ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్నారు. యోగా ఆరోగ్యానికి దివ్యౌషదం అని, అని వర్గాల వారు తమ ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు, మానసిక ఒత్తిడిని జయించేందుకు యోగాసనాలు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. దీర్ఘకాలంగా ఇబ్బంది పడుతున్న శారీరక రుగ్మతల నుంచి ఉపశమనం పొందుతారని, అలాగే యోగా చేయడం ద్వారా ఒత్తిడి, ఆందోళన, నిరాశను తగ్గించడంలో చాలా సహాయపడుతుందని, రోజు యోగా చేయడం వల్ల ఊపిరితిత్తులు మెరుగుపడడమే కాకుండా అస్తమా లక్షణాలు కూడా తగ్గుతాయని, కనుక ప్రతి రోజు యోగా చేయడం ద్వారా బాడీ ఫిట్ గా వుంటుందని తెలిపారు.స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డా|| ఆర్.వి. కుమార్ గారు, సిద్ద రీసెర్చ్ క్లినిక్ యూనిట్ డా. శ్రీదేవి తిరుపతి వారు యోగా చేసిన విద్యార్థులకు యోగా మ్యాట్లను అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా సిద్ధార్థ క్లినిక్ రీసెర్చ్ తిరుపతి యూనిట్ వారు మరియు స్విమ్స్ ఫిజియోథెరపీ కాలేజ్ వారు సంయుక్తంగా యోగ ఓపిడిని స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డాక్టర్ ఆర్. వి.కుమార్ గారు ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమంలో డీన్ డా. అలోక్ సచన్, రిజిస్ట్రార్ డా|| అపర్ణ ఆర్ బిట్లా, మెడికల్ సూపరింటెండెంట్ డా. రామ్, ఆర్. యం. ఓ డా. కోటిరెడ్డి, సతీష్, శ్రీ పద్మావతి మహిళా వైద్య కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ డా|| నాగరాజు, ఫిజియోథెరపీ కాలేజ్ ప్రిన్సిపాల్ డా|| మాధవి, నర్సింగ్ కాలేజ్ ప్రిన్సిపాల్ డా|| సుధారాణి, అలైడ్ హెల్త్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ డా||మధుబాబు, డిప్యూటీ రిజిస్ట్రార్ డా.ఎర్రమరెడ్డి, ఎడి (పి.ఆర్) వి. రాజశేఖర్, యం.యస్.డబ్లూ ప్రసాద్, నెట్ వర్క్ ఇంజనీర్ ప్రణయ తేజ, బెనర్జీ గార్లతో పాటు సిద్ద క్లినికల్ రీసెర్చ్ ఇన్ చార్జ్. తిరుపతి యూనిట్ డా|| శ్రీదేవి, సిద్ధ క్లినికల్ సిబ్బంది, స్విమ్స్ ఫ్యాకల్టీ, ఎం.బి.బిఎస్, శ్రీ పద్మావతి మహిళా వైద్యకళాశాల, ఫిజియోథెరపి, నర్సింగ్, అలైడ్ హెల్త్ సైన్స్ కళాశాల విద్యార్థినీలు, పి.ఆర్.ఓ, యం.యస్.డబ్లూ సిబ్బంది, సెక్యూరిటీ తదితరులు పాల్గొన్నారు.

# వరదయ్యపాలెంలో గంగమ్మకు సామూహిక పొంగళ్లు.

సత్యవేడు, జూన్ 21,మనం న్యూస్: వరదయ్యపాలెం మండల కేంద్రంలో ఆదివారం గంగమ్మ తల్లికి యాదవ సామాజిక వర్గం ఆధ్వర్యంలో సామూహిక పొంగళ్ల కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు.యాదవ సంఘం నాయకులు వినోద్ యాదవ్,జానకి యాదవ్ ఆధ్వర్యంలో ఉదయం చెంగాళమ్మ పరమేశ్వరి ఆలయం వద్ద నుండి మహిళలు సంప్రదాయబద్ధంగా మహిళలు పొంగళ్ళను నెత్తిమీదకు ఎత్తుకుని బయలుదేరగా..మేళ తాళాలు నడుమ .మంగళ వాయిద్యాలతో ఊరేగింపుగా బయలుదేరి.ఊరేగింపుగా పట్టణంలోని ప్రధాన వీధుల గుండా సాగి పెద్దవీదిలోని గంగమిట్ట వద్దకు చేరుకుంది. అక్కడ అమ్మవారికి ప్రత్యేక పూజలునిర్వహించి మొక్కులు చెల్లించారు. గంగమిట్ట వద్ద ఏర్పాటు చేసిన తాత్కాలిక మండపంలో గంగమ్మ అమ్మవారికి పురోహితుల వేద మంత్రాల నడుమ ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. కుటుంబ క్షేమం, పాడిపంటలు సమృద్ధిగా పండాలని, గ్రామానికి ఎలాంటి ఆపదలు రాకూడదని కోరుతూ మహిళలు సామూహికంగా పొంగళ్లు వండి అమ్మవారికి నైవేద్యంగా సమర్పించారు. అనంతరం తమ మొక్కులు తీర్చుకున్నారు.

కార్యక్రమం అనంతరం స్థానిక యాదవ సంఘం నాయకులు వినోద్ యాదవ్, జానకి యాదవ్ తమ స్వగృహాల వద్ద సహపంక్తి భోజనాలను ఏర్పాటు చేశారు.





## శరీరం మనసు కేంద్రీకృతమైనప్పుడే లక్ష్యాన్ని సాధించగలుగుతాం-!

● టిడిపి మండల కన్వీనర్ దొరబాబు చౌదరి

పూతలపట్టు జూన్ 21 మనం న్యూస్:శరీరం మనసు కేంద్రీకృతమైనప్పుడే లక్ష్యాన్ని సాధించగలుగుతామని పూతలపట్టు మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ దొరబాబు చౌదరి పేర్కొన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఉదయం పూతలపట్టు మండలం పేట అగ్రహారం పాఠశాల ఆవరణ నందు ఆరు గంటలకు తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ దొరబాబు చౌదరి ఆధ్వర్యంలో యోగ కార్యక్రమం జరిగింది. గ్రామంలోని చిన్న పెద్ద అందరూ హాజరై యోగ లో పాల్గొన్నారు. సుమారు గంటసేపు యోగ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శరీరాన్ని బుద్ధితో, బుద్ధిని మనసుతో, మనసును ఆత్మతో ఐక్యం చేయగలనన్నారు. ఇలా చేయడం అంత తేలికేం కాదు అని తెలిపారు. లక్ష్యం సాధించాలంటే ఒక క్రమ పద్ధతిలో జీవించి ఆలోచించాలి. ఆ జీవన విధానాన్ని యోగా సాధన అంటారని ప్రాణ మాయ ధ్యాస, అసనాదుల యోగ, స్థితికి దోహదం చేస్తాయన్నారు.

## కూరగాయల లోడ్డుతో వెళుతున్న ఐసర్ వాహనం బోల్తా తప్పిన ప్రమాదం



పూతలపట్టు జూన్ 21 మనం న్యూస్:కూరగాయలు రోడ్డుతో వెళుతున్న లారీ అదుపుతప్పి బోల్తా పడింది. ఈ సంఘటన ఐరాల మండలం సిగర పల్లె బైపాస్ వద్ద ఆదివారం ఉదయం చోటుచేసుకుంది. బెంగళూరు నుంచి వెస్ట్ బెంగాల్ చెందిన ఐసర్ లారీ లో కూరగాయలు లోడ్ తీసుకొని తిరుపతి కూరగాయల మార్కెట్ కు వెళుతుండగా ఐ రాల మండలం సిగరపల్లి బైపాస్ వద్ద లారీ బోల్తా పడింది .ఈ ప్రమాదంలో డ్రైవర్ క్లీనర్ కు ఎలాంటి ప్రమాదం జరగలేదు. లారీ నందు వివిధ రకాల కూరగాయలు చెల్లాచెదరగా పడిపోయింది. బైపాస్ రోడ్డు నందు ఐసర్ లారీ అడ్డంగా పడిపోవడంతో పోలీసులు వెళ్లే ట్రాఫిక్ ను క్రమ భద్రికరించారు.

## వరసిద్ధిని సన్నిధిలో యోగాంధ్రకార్యక్రమం



పూతలపట్టు జూన్ 21 మనంన్యూస్: శ్రీ స్వయంభు వరసిద్ధి వినాయకస్వామి దేవస్థానం నందు ఆదివారం ఉదయం అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమం జరిగింది. సందర్భంగా దేవస్థానం అతిథి గృహం ముందర ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము దేవాదాయ ధర్మాదాయ శాఖ సూచనల మేరకు యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమం నందు దేవస్థానం ఈ.వో పెంచల కిషోర్ దేవస్థానం చైర్మన్ మణి నాయుడు మాట్లాడుతూ యోగ విశిష్టత గురించి తెలియజేస్తూ శరీరాన్ని ఆరోగ్యంగా, మనసును ప్రశాంతంగా ఉంచుతుంది, యోగా జీవితానికి ఒక ప్రత్యేక వరం, మన సిబ్బందికి మానసిక ఒత్తిడి తగ్గేదానికి ఇది ఒక ఆయుధం, ఇది మన భారతీయ సంస్కృతిలో ఒక భాగం తెలియజేశారు, ఈ కార్యక్రమంలో డిఇఓ సాగర్ బాబు, ఏఈవోలు ఎస్వీ కృష్ణారెడ్డి, హరిమాధవరెడ్డి, ప్రసాద్, ధనపాల్, సూపర్డెంట్లు కోదండపాణి, వాసు, సి ఎఫ్ ఓ నాగేశ్వరరావు, అర్చకులు, వేదపండితులు, దేవస్థానం సిబ్బంది, యోగ టీచర్ అపోలో టోటల్ హెల్త్ సుభాషిని, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## పోలవరం జడ్పీ హైస్కూల్ నందు పూర్వం విద్యార్థుల కలయిక



పూతలపట్టు జూన్ 21 మనం న్యూస్:పూతలపట్టు మండలం పోలవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమం జరిగింది. ఆ పాఠశాలలో చదువుకున్న విద్యార్థిని విద్యార్థులు 1986 -1987 సంవత్సరం నందు పాఠశాల నందు పదవ తరగతి చదువుకున్నట్లు తెలిపారు. ఒక్కసారిగా అందరూ ఒకచోట కలవడంతో వారికి ఆనందానికి అవధులు లేకుండా పోయింది పెళ్లి చేసుకుని ఎక్కడెక్కడ స్థిరపడినవారు ఒకరికొకరు పలకరించుకున్నారు. వారికి విద్యాబుద్ధులు నేర్పించిన ఉపాధ్యాయులు ఒక్కరు కూడా లేరని అందరు మరణించారని వారి కోసం ఒక నిమిషం మౌనం పాటించారు కార్యక్రమం ముందు సరస్వతి విగ్రహం వద్ద పూజలు నిర్వహించారు . కార్యక్రమానికి మొత్తం 32 మంది విద్యార్థిని విద్యార్థులు హాజరయ్యారు. వారితోపాటు ఈశ్వర్ రెడ్డి, నారాయణరెడ్డి, హేమాద్రి ,ఉమాపతి, మునిరత్నం, వీఆర్వో ఆదినారాయణ, వాసుదేవ ,పద్మనాభం, భాస్కర్ నాయుడు, మాజీ సర్పంచ్ సురేంద్ర ,వైసిపి నాయకులు సుధాకర్ రెడ్డి ,దేవేందర్ రెడ్డి, ఓ ప్రధానఉపాధ్యాయులు సురేంద్ర,తదితరులు పాల్గొన్నారు.

## కాణిపాకంలో ఆకట్టుకున్న భరతనాట్యం కూచిపూడికార్యక్రమం



పూతలపట్టు జూన్ 21 మనం న్యూస్:శ్రీ స్వయంభు వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం ఆస్థానం మండపం నందు ఆదివారం ఏర్పాటుచేసిన కూచిపూడి భరతనాట్యం కార్యక్రమం ఆకట్టుకుంది. కళానివేదనలో భాగంగా నృత్య సాయి అకాడమీ బెంగళూరు వారిచే సుమారు 300 మంది విద్యార్థులచే భరతనాట్యము , కూచిపూడి, కార్యక్రమం వైభవంగా నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమానికి దేవస్థానం ఈవో శ్రీ పెంచల కిషోర్ ముఖ్య అతిథిగా విచ్చేసి పాల్గొన్నారు.

## వినాయక స్వామిని దర్శించుకున్న విశాఖపట్నం తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు-!



పూతలపట్టు జూన్ 21 మనం న్యూస్: శ్రీ స్వయంభు వరసిద్ధి వినాయక స్వామివారినీ ఆదివారంవిశాఖపట్నం తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు, వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు శేష వస్త్రం చిత్రపటాన్ని అందజేసిన దేవస్థానం ఈ.వో పెంచల కిషోర్ , ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, ప్రోటోకాల్ ఏఈఓ ధనపాల్, సూపర్డెంట్ వాసు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు 'డయల్ యువర్ ఎపిఎస్పిడిసిఎల్ సిఎండి'

తిరుపతి, జూన్ 21: విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం జూన్ 22వ తేదీన ఉదయం 10:00 గం||ల నుంచి మధ్యాహ్నం 12:30 గం||ల వరకు 'డయల్ యువర్ సిఎండి' కార్యక్రమాన్ని ఏపీఎస్పీడీసీఎల్ నిర్వహించనుంది. ప్రతి సోమవారం నిర్వహించే డయల్ యువర్ సిఎండి కార్యక్రమం ద్వారా తిరుపతి, చిత్తూరు, నెల్లూరు, కడప, అన్నమయ్య, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల నుంచి వినియోగదారులు మొబైల్ నంబరు: 8977716661కు కాల్ చేసి తమ విద్యుత్ సమస్యలను సిఎండి దృష్టికి తీసుకురావచ్చు. ఈ కార్యక్రమం ద్వారా తమ విద్యుత్ సమస్యలను సిఎండి దృష్టికి తీసుకురాదలచిన వినియోగదారులు తమ వద్ద విద్యుత్ సర్వీసు నంబరు అందుబాటులో ఉండేలా చూసుకోవాలి.

**సర్కిల్ స్థాయిలోనూ డయల్ యువర్ ఎస్ఈ**

డయల్ యువర్ ఏపీఎస్పీడీసీఎల్ సిఎండి కార్యక్రమంతో పాటు సర్కిల్ స్థాయిలో కూడా ప్రతి సోమవారం ఉదయం 8:30 నుంచి 9:30 గం||ల వరకు 'డయల్ యువర్ ఎస్ఈ' కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. జిల్లాస్థాయిలో తమ విద్యుత్ సమస్యలను సూపరింటెండింగ్ ఇంజనీర్ దృష్టికి తీసుకువచ్చేందుకు వీలుగా వినియోగదారులు ఈ క్రింద పేర్కొన్న నంబర్లకు కాల్ చేయవచ్చు.


## దైనందిన జీవితంలో 'యోగా' పాత్ర కీలకం

● యోగా దినోత్సవ కార్యక్రమంలో కార్యక్రమంలో సిఎండి శివశంకర్ లోతేటి



తిరుపతి, జూన్ 21:నేటి సమాజంలో మానవుని దైనందిన జీవితంలో యోగా ప్రముఖ పాత్ర పోషిస్తుందని ఏపీఎస్పీడీసీఎల్ చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ శివ శంకర్ లోతేటి తెలిపారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం ఏపీఎస్పీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో యోగా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎండి శివశంకర్ లోతేటి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు ప్రాధాన్యతనివ్వాలని, మానసిక ప్రశాంతత కోసం నిత్యం యోగా సాధన చేయాలని సూచించారు. నిత్యం యోగా చేయడం ద్వారా ఉద్యోగులు తమ విధుల నిర్వహణలో ఏకాగ్రతను మరింతగా పెంపొందించుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా సంస్థ చీఫ్ జనరల్ మేనేజర్ (హెచ్ఆర్ డి) సిహెచ్ రామచంద్ర రావు, లా ఆఫీసర్ పిఎం జైకేష్ యాదవ్ లు వేసిన శీర్షాసనం పలువురిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో సంస్థ చీఫ్ జనరల్ మేనేజర్ ఎం. మురళి కుమార్, చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ కె. జనార్ధన్ నాయుడు, జనరల్ మేనేజర్ పీవీ సుబ్బారావు, డిప్యూటీ జనరల్ మేనేజర్లు పి. సురేందర్, ఆర్. శ్రీధర్, యోగా శిక్షకులు బాలాజీ, ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.

## బి. ఆర్. డి ఆసుపత్రి లో విజయవంతం గా అండశాయ కణితి తొలగింపు



కుప్పం జూన్21 మనం న్యూస్Lబి.ఆర్.డి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి లో చాలా రోజుల నుండి కడుపు నొప్పి తో భాదపడుతున్న తమిళనాడు రాష్ట్రం లోని నటరాంపల్లి కి చెందిన 48 సంవత్సరాల కలై సెల్వి గారికి బి. ఆర్. డి ఆసుపత్రి లో 10 కేజీ గల అండశాయ కణితి ని విజయవంతం గా తొలగించడం జరిగింది.ఈ సర్జరీ లో ఆసుపత్రి చైర్మన్ డా. బి ఆర్ సురేష్ బాబు డా.హరితలాపరోస్కోపిక్ సర్జన్ డా. హరీష్, డా. సిద్దేశ్వర్ మరియు ఓ టి టెక్నీషియన్స్ ధన శేఖర్, చంద్ర శేఖర్, దివాకర్, కార్తీక్, మనోహర్ పాల్గొనడం జరిగింది. ప్రస్తుతం రోగి పూర్తి ఆరోగ్యం గా ఉన్నారు.

## మట్టి గణపతిని పూజించండి పర్యావరణాన్ని కాపాడండి-!



పూతలపట్టు జూన్ 21 మనం న్యూస్: శ్రీ స్వయంభు వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం నందు ఆదివారం దేవస్థానం ఈ.వో పెంచల కిషోర్ చేతుల మీదుగా మట్టి గణపతులకు పూజలు చేశారు. ఈ సందర్భంగా ఈవో పెంచల కిషోర్ మాట్లాడుతూ పర్యావరణాన్ని సాంప్రదాయాలను కాపాడండి, అనే నినాదంతో వినాయక ఉత్సవ నిమజ్జనోత్సవం కమిటీ వ్యవస్థాపకులు కుమారస్వామి అనకాపల్లి ఆదివారం కాణిపాకం ఆలయం పుష్కరిణి వద్ద వినాయక స్వామి మట్టి బొమ్మలను ఉచితంగా పంపిణీని ఈ.వో పెంచల పెంచల కిషోర్ చేతుల మీదుగా భక్తులకు పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు శ్రీకాంత్, రామ్మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్వీ ప్రాణదానం ట్రస్ట్‌కు రూ.కోటి విరాళం



తిరుపతి(టిటిడి), జూన్ 21,మనం న్యూస్:టీటీడీ ఆధ్వర్యంలో నిరుపేద రోగులకు ప్రాణదాతగా సేవలందిస్తున్న శ్రీ వేంకటేశ్వర ప్రాణదానం ట్రస్ట్‌కు హైదరాబాద్‌లోని షేక్‌పేట్ శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ వ్యవస్థాపకులు, చైర్మన్ అన్నే శ్రీనివాసరావు రూ.1 కోటి విరాళాన్ని అందజేశారు.ఈ మేరకు విరాళానికి సంబంధించిన డిడిని ఆదివారం తిరుపతిలోని టీటీడీ ఈవో నివాస కార్యాలయంలో టీటీడీ ఈవో ముద్దాడ రవిచంద్ర కు అందించారు.ఈ సందర్భంగా ఎస్వీ ప్రాణదానం ట్రస్ట్‌కు ఉదారంగా రూ.కోటి విరాళం అందించిన దాత అన్నే శ్రీనివాసరావును ఈవో అభినందించి, వారి సేవాభావాన్ని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు ఎన్. సదాశివరావు, దాత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపరిష్కార వేదిక కార్యక్రమం సద్వినియోగం చేసుకోండి

● కడా ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్



కుప్పం జూన్21 మనం న్యూస్:కుప్పంమండల పరిషత్ కార్యాలయంలో ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకు కడా ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీ వికాస్ మర్మత్ ఐఏఎస్ గారి ఆధ్వర్యంలో పి జి ఆర్ ఎస్ (ప్రజా సమస్యల పరిష్కార వేదిక) కార్యక్రమం నిర్వహించబడుతుంది ఈ కార్యక్రమంలో ప్రజలు తమ సమస్యలపై నేరుగా వినతులు కడా ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీ వికాస్ మర్మత్ ఐఏఎస్ గారికి సమర్పించవచ్చు.

## 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన కడ




కుప్పం జూన్21మనం న్యూస్:రాష్ట్ర ముఖ్యమంత్రి మాన్యశ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి ఆకాంక్షలకు అనుగుణంగా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం లక్ష్యంగా కుప్పం ఏరియా డెవలప్మెంట్ అథారిటీ (కడ) ఆధ్వర్యంలో 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలను కుప్పంలోని ఎంఎఫ్‌సీ కళాశాల మైదానంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీ వికాస్ మర్మట్, ఐఏఎస్ ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ శ్రీ పి.ఎస్. మునిరత్నం , శ్రీమతి ప్రియా మీనా, ఐఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, రాజకీయ నాయకులు, విద్యార్థులు, యువత, మహిళలు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.కార్యక్రమంలో ముఖ్య అతిథులు యోగా సాధనలో పాల్గొని వివిధ యోగా ఆసనాలను అభ్యసించారు. యోగా ద్వారా శారీరక, మానసిక మరియు ఆధ్యాత్మిక ఆరోగ్యం మెరుగుపడుతుందని, ప్రతి ఒక్కరూ యోగాను తమ దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా మాట్లాడిన శ్రీ వికాస్ మర్మట్, ఐఏఎస్ యోగా అనేది భారతదేశం ప్రపంచానికి అందించిన అమూల్యమైన జీవన విధానమని పేర్కొన్నారు. ఆధునిక జీవనశైలిలో పెరుగుతున్న ఒత్తిడి, అనారోగ్య సమస్యల నుంచి బయటపడేందుకు యోగా ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. యోగా ద్వారా శరీర దృఢత్వం, మానసిక ప్రశాంతత, ఏకాగ్రత మరియు రోగనిరోధక శక్తి పెరుగుతాయని వివరించారురాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ప్రజల ఆరోగ్యం, సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ "ఆరోగ్య ఆంధ్రప్రదేశ్" నిర్మాణం కోసం పలు కార్యక్రమాలు అమలు చేస్తున్నారని తెలిపారు. ఆ లక్ష్య సాధనలో భాగంగా యోగా వంటి ఆరోగ్యకరమైన అలవాట్లను ప్రజల్లో ప్రోత్సహించడం జరుగుతోందన్నారు.కార్యక్రమం ముగింపులో యోగాను ప్రతి ఇంటికి తీసుకెళ్లి ఆరోగ్యవంతమైన కుప్పం, ఆరోగ్యవంతమైన ఆంధ్రప్రదేశ్ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## ప్రభుత్వ భూముల ఆక్రమణలకు పాల్పడితే తాటతీస్తాం

● తహశీల్దార్ యు మధుసూదన్ రావు

● ప్రభుత్వ భూములలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు.

● ప్రభుత్వ భూములు జోలికొస్తే..... జైలుకు పంపుతాం



రామచంద్రపురం: ప్రభుత్వ భూముల ఆక్రమణకు పాల్పడితే తాటతీస్తామని తహశీల్దార్ యు మధుసూదన్ రావు తెలిపారు. ఆదివారం మండలంలోని అనుపల్లె రెవెన్యూలో ప్రభుత్వ భూముల పరిరక్షణ లక్ష్యంగా రెవెన్యూ అధికారులు ప్రభుత్వ స్థలాలలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వే నెంబర్ 182 లోని గుట్ట పోరంబోకు స్థలంలో నూతికుంటపల్లి హరిజనవాడ గ్రామానికి చెందిన గుండె కాయల సుధాకర్ కుటుంబ సభ్యులు భూ ఆక్రమణలకు పాల్పడి గుట్టను చదువు చేస్తున్నారని ఫిర్యాదులు వచ్చాయన్నారు. దీనిపై రెవెన్యూ పోలీస్ అధికారులు సంయుక్తంగా హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేసామన్నారు. అనుపల్లి రెవెన్యూ లెక్క దగ్గరలో గ్యాప్ ఏరియా ఎక్కువ ఉంది. అందులో భూ పంపిణీ కార్యక్రమంలో ఇచ్చిన డీకేటీ పట్టాలను రద్దుచేసి ప్రభుత్వ భూములుగా నమోదు చేస్తామన్నారు. రెవెన్యూ అధికారుల అనుమతులు లేకుండా అక్రమంగా ప్రభుత్వ భూముల కబ్జాకు పాల్పడితే భూ కబ్జాదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి జైలుకు పంపుతామని హెచ్చరించారు. గ్రామాలలో రెవెన్యూ అధికారులు ప్రభుత్వ భూముల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు. ప్రభుత్వ భూముల పర్యవేక్షణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిరంతరం ప్రభుత్వ భూముల పరిరక్షణపై నిఘ పెట్టాలన్నారు. ఎక్స్కవేటర్, హిటాచి యంత్రాల యజమానులు ప్రభుత్వ భూములు అక్రమంగా వాహనాలను ప్రవేశింపజేసే చదును చేస్తే వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరిక జారీ చేశారు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోండి



ప్రతి సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించే డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ (ఎఫ్.ఏ. సి) శారదా దేవి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో జూన్ 22వ తేది సోమవారం ఉదయం 10 గంటల నుండి 2 గంటల వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం, 10.30 నుండి 11.30 గంటల వరకు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. పోన్ ద్వారా పిర్యాదులు చేసేవారు 0877-2227208 కి కాల్ చేసి మాట్లాడవచ్చని, ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తిరుపతి ప్రజలకు కమిషనర్ (ఎఫ్.ఏ.సి) శారదా దేవి తెలియజేశారు.

గమనిక: అర్జీదారులు వినతిపత్రంతో పాటు ఆధార్ కార్డు జతపరిచి, పనిచేయు ఫోన్ నంబర్లను పొందుపరచాలని కమిషనర్ తెలిపారు.

## అంతర్జాతీయ యోగా దినోత్సవం

● బంగారుపాళ్యం జూన్ 21 మనం న్యూస్ బంగారుపాలెం మండలంలోని

ప్రభుత్వ ఉన్నత పాఠశాల బంగారుపాళ్యం నందు ఆదివారంఉదయం 6:30 నుంచి 7.45 వరకు అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా యోగా నిర్వహించడం ఎంఈఓ నాగేశ్వరావు. పాఠశాల హెచ్ఎం రాజేంద్ర. పిటి మాస్టర్ మహిళా టు. విద్యార్థి. విద్యార్థులు. వారి ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల పాల్గొని విజయవంతంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి న శ్రీ పి నాగేశ్వరరావు. మండల విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ యోగ వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని విద్యార్థులకు అవగాహన కల్పించబడింది. విద్యార్థులు ఉత్సాహంగా వివిధ యోగా ఆసనాలను ప్రదర్శించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.మండలం లోని అన్ని యాజమాన్య పాఠశాల ల్లో ఈ కార్యక్రమం ను ప్రధానోపాధ్యాయులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు "యోగా ఆరోగ్యానికి మార్గం – ప్రతి రోజు యోగా చేయండి, ఆరోగ్యంగా ఉండండి." అనే సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జయకుమార్. ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# జిల్లా కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ

- జిల్లా, డివిజన్, మండల కేంద్రాలలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ
- జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి:జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్



తిరుపతి, జూన్ 21,మనం న్యూస్ :నేడు జిల్లా కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కు ప్రజలు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.నేడు (సోమవారం) తిరుపతి కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలన్నారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్ ను వాట్సఅప్ లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్ కు పంపిస్తున్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్ గా దానిని పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.




## యోగాతో ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యం

- మండల పార్టీ అధ్యక్షుడు ఎన్. వెంకటరమణ

రామకుప్పం జూన్21( మనం న్యూస్)రామకుప్పం మండల కేంద్రంలో నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమం ఘన విజయాన్ని సాధించిందని మండల పార్టీ అధ్యక్షుడు ఎన్. వెంకటరమణ గారు పేర్కొన్నారు. యోగా అనేది శారీరక, మానసిక ఆరోగ్యానికి ఎంతో ఉపయోగకరమైనదని, ప్రతి ఒక్కరూ నిత్య జీవితంలో యోగాను భాగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు ఏ. ఆనంద్ రెడ్డి గారు, ఎంపీపీ సులోచన గుర్రప్ప గారు, మరియు ఎన్డీఏ కూటమి నాయకులు,మండల పరిషత్ అభివృద్ధి అధికారి, సచివాలయ సిబ్బంది మరియు పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన అధికారులకు, సిబ్బందికి మరియు పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ఎన్. వెంకటరమణ గారు కృతజ్ఞతలు తెలిపారు.

## రాయచోటికి చెందిన వ్యక్తి మదనపల్లెలో అదృశ్యం

- ఆచూకీ తెలిస్తే సమాచారం ఇవ్వాలని కుటుంబ సభ్యుల విజ్ఞప్తి



పీలేరు జూన్ 21 మనం న్యూస్:రాయచోటికి చెందిన ఓ వ్యక్తి మదనపల్లెలో అదృశ్యమైనట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. బాధితుడి వివరాల ప్రకారం... రాయచోటి నివాసి అయిన బాసివిగళ్ల రవి శేఖర్ (58) నెల రోజుల క్రితం మదనపల్లెకు వచ్చిన సమయంలో అదృశ్యమయ్యారు. అప్పటినుంచి ఆయన కోసం కుటుంబ సభ్యులు అన్ని ప్రాంతాల్లోనూ గాలిస్తున్నప్పటికీ ఎలాంటి ఆచూకీ లభించలేదు. దీంతో తీవ్ర ఆందోళనలో ఉన్న కుటుంబ సభ్యులు రవి శేఖర్ కు సంబంధించి ఎలాంటి చిన్న సమాచారం ఉన్నా, లేదా ఈ వ్యక్తి ఎక్కడైనా కనిపిస్తే 81253 97082, 78934 50677 నంబర్లకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని కోరారు.

## కారు ఢీకొని ద్విచక్ర వాహనదారునికి తీవ్ర గాయాలు-!



పూతలపట్టు జూన్ 21 మనం న్యూస్:కారు ఢీకొని ద్విచక్ర వాహనదారునికి తీవ్ర గాయాలైన సంఘటన ఆదివారం సాయంత్రం పూతలపట్టు మండలం రంగంపేట ఫ్లైఓవర్ బ్రిడ్జి సమీపన ఈ సంఘటన చోటు చేసుకుంది. పూతలపట్టు మండల కేంద్రంలో సాయి డిజిటల్ స్టూడియో యజమాని దాము స్వగ్రామానికి వెళ్లడానికి రంగంపేట క్రాస్ రోడ్డులో స్కూటర్లో వెళుతుండగా అది వేగంగా వచ్చిన ఏపీ .30 ఏజీ,5345కారు వెనుక నుంచి స్కూటర్ను ఢీకొట్టడంతో అతనికి తీవ్ర గాయాలు అయింది . ఈ ప్రమాదంలో అతని కాలు పూర్తిగా గాయాలయింది. చికిత్స నిమిత్తం 108 ద్వారా తిరుపతిలోని నారాయణద్రి ఆసుపత్రికి తరలించారు. గాయపడిన దాముకి మెరుగైన వైద్యం అందించాలని పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ వైద్య సిబ్బందితో మెరుగైన వైద్యం అందించాలని కోరారు ఆయనతోపాటు పూతలపట్టు మండల తెలుగుదేశం పార్టీ మండలకన్వీనర్ దొరబాబు చౌదరి, ఏకాంబరం ఆసుపత్రి నందు గాయపడిన దాము ను పరామర్శిస్తున్నారు.ఈ సంఘటన తెలుసుకున్న పూతలపట్టు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేపట్టి కేసు నమోదు చేసుకున్నారు.

## అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలు



వెదురు కుప్పం. మనం న్యూస్ జూన్ 21: వెదురుకుప్పం ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ పురుషోత్తం, ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా యోగా ట్రైనర్ పిడి రమేష్ వివిధ ఆసనాలను వేయించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీఓ పురుషోత్తం, మాట్లాడుతూ మండలంలోని అన్ని స్వర్ణ గ్రామాల పరిధిలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగిందని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ దామోదరం, వైద్యాధికారి కృష్ణ చైతన్య, పిఆర్ ఏఈ మధుసూధన్ రెడ్డి, ఏపీఎం పరశురామి రెడ్డి, ఎపిఓ మీనా కుమారి, అందరు మండల స్థాయి అధికారులు, మండల కార్యాలయ సిబ్బంది, మండలంలోని వెలుగు, ఉపాధి హామీ, ఐసీడీఎస్, వైద్య శాఖ సిబ్బంధి తధికారులు పాల్గొన్నారు. తధుపరి ఎంపిడిఓ పురుషోత్తం, వెదురుకుప్పం మండల కేంద్రంలో వెదురుకుప్పం జెడ్పిహెచ్ఎస్ విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి యోగా ర్యాలీలో పాల్గోనడం జరిగింది.

## శ్రీకాళహస్తి ఆలయ దర్శనానికి వచ్చి వృద్ధుడు కనబడుటలేదు



శ్రీకాళహస్తి, జూన్ 21,మనంన్యూస్: హైదరాబాదుకు చెందిన మోహన్ (68) అనే వృద్ధుడు శ్రీకాళహస్తిలో తప్పిపోయినట్లు ఆయన భార్య వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఆదివారం కుటుంబ సభ్యులతో కలిసి శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్లను దర్శించుకున్న అనంతరం ఆయన కనిపించకుండా పోగా, ఆలయ అధికారుల సహాయంతో సీసీ కెమెరాలను పరిశీలించగా మోహన్ కైలాస సదన్ వైపు వెళ్లేందుకు ఒక ఆటో ఎక్కి ప్రయాణించినట్లు గుర్తించారు. ఆ తర్వాత ఆయన గురించి ఎటువంటి సమాచారం లభించకపోవడంతో ఆందోళనకు గురైన భార్య, స్థానిక వన్ టౌన్ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసి గాలింపు చర్యలు చేపట్టారు.



## ఎంపీ మిథున్ రెడ్డిని ఆయన స్వగృహం నందు కలిసిన కళ్యాణ్ భరత్


చౌడేపల్లి జూన్ 21 మనం:రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని వైఎస్ఆర్సిపి రాష్ట్ర విద్యార్థి విభాగ సంయుక్త కార్యదర్శి కళ్యాణ్ భరత్ కలిశారు ఆదివారం తిరుపతి లోని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు ,అదే సందర్భంగా కళ్యాణ్ భరత్ మాట్లాడుతూ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి సర్ కార్యక్రమం పార్టీ కార్యకలాపాలు కార్యకర్తల గురించి , అడిగి తెలుసుకున్నారని అన్నారు, స్థానిక సంస్థల ఎన్నికల గురించి పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి దిశా నిర్దేశం చేశారు అని తెలిపారు, అనంతరం విద్యార్థుల సమస్యల గురించి మిథున్ రెడ్డికి తెలుపగా వారు సానుకూలంగా స్పందించారు అని అన్నారు,ఈ కార్యక్రమంలో చంద్రగిరి నియోజకవర్గ విద్యార్థి విభాగ అధ్యక్షులు చంగల్ రెడ్డి, జిల్లా సోషల్ మీడియా కార్యదర్శి నాగేంద్ర, విద్యార్థి నాయకులు ప్రవీణ్, కిషోర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో జూనియర్ కాలేజీలో సంపూర్ణ యోగ




చౌడేపల్లి జూన్ 21 మనం: యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని చౌడేపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఉమా శంకర్ రెడ్డి అన్నారు ఆదివారం మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు నందు అదేవిధంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలోనూ ఉపాధ్యాయులు అధ్యాపకులు విద్యార్థులు యోగ కార్యక్రమాన్ని నిర్వహించారు ప్రతి ఒక్కరూ యోగాను దైనందిక జీవితంలో భాగంగా చేసుకోవాలన్నారు యోగాతో సంపూర్ణంగా ఆరోగ్యవంతంగా ఉండవచ్చునని దీర్ఘ స్వల్పకాలిక వ్యాధులు సైతం దూరం అవుతాయని ఈ సందర్భంగా వారు అన్నారు చిన్నతనం నుండి యోగాకు అలవాటు పడాలని పూర్వీకుల నుంచి తమకు యోగ వరంలా వచ్చిందని ఈ సందర్భంగా వారు అన్నారు ప్రతి ఉదయం యోగాను అలవర్చుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది ఆశా కార్యకర్తలు ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు

## చౌడేపల్లిఏపీ గ్రామీణ బ్యాంకు ఆధ్వర్యంలో చల్లని పానీయాలు పంపిణీ



చౌడేపల్లి జూన్ 21 మనం: శక్తి క్షేత్రం బోయకొండపై ఏపీ గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో భక్తులకు చల్లని పానీయాలు పంపిణీ చేశారు క్యూ లైన్ ల వద్ద కమిషనర్ ఏకాంబరంచే చల్లని మజ్జిగ వంటి పానీయాలు అందించారు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన యాత్రికులు భక్తులకు సేవ చేయడానికి ముందుకు వచ్చిన బ్యాంకు సిబ్బందిని ఏకాంబరం అభినందించారు ఈ కార్యక్రమంలో ఏపీ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ సత్యనారాయణ రెడ్డి సిబ్బంది మౌళి సత్య ఆలయ అధికార సిబ్బంది అర్చకులు పాల్గొన్నారు అనంతరం బ్యాంకు మేనేజర్ తో పాటు సిబ్బంది ఈవో ఉప కమిషనర్ ఏకాంబరం ను ఆయన చాంబర్లో ఘనంగా సన్మానించారు

## నేడు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక



పిచ్చాటూరు జూన్ 21 మనం న్యూస్ :సోమవారం ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 1.00 వరకు మండల పరిషత్ అభివృద్ధి అధికారి సమావేశ మందిరం నందు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం జరుగుతుందని తాసిల్దార్ చంద్రబాబు నాయుడు తెలిపారు. సమస్యలన్నింటికీ ఒకే వేదికలో పరిష్కరించాలన్నదే పి జి ఆర్ఎస్ ముఖ్య ఉద్దేశం అన్నారు. ప్రాథమిక స్థాయి సమస్యలను ఇక్కడే పరిష్కరిస్తాం జిల్లాస్థాయి సమస్యలు మాత్రమే తిరుపతి కలెక్టరేట్ కు వెళ్లాలని తెలిపారు.

## ప్రజాస్వామ్య పరిరక్షణ లో ప్రతి ఓటు విలువైనది

- తహసిల్దార్ చంద్రబాబు నాయుడు

పిచ్చాటూరు జూన్ 21 మనం న్యూస్:ప్రజాస్వామ్య పరిరక్షణలో ప్రతి ఓటు విలువైనదేనని తహసిల్దార్ చంద్రబాబు నాయుడు తెలిపారు. ఆదివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయ మీటింగ్ హాల్ నందు సర్ పై రాజకీయ పార్టీ నాయకులతో అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏమైనా ఓటరు జాబితా రూపకల్పనలో ప్రతి కార్యకర్త భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. ఓటరు జాబితా సవరణ దరఖాస్తుల పరిశీలన బి ఎల్ ఏ బాధ్యతలు నిబంధనలు ఎన్నికల సంఘం సూచనలపై సమగ్రంగా వివరించారు..

## పరమహంస యోగనంద విద్యాలయంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం



శాంతిపురం మండలం జూన్ 21 మనం న్యూస్:స్థానిక మండల పరిధిలోని శ్రీ శ్రీ పరమహంస యోగానంద విద్యాలయంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులు ,ఉపాధ్యాయులు మరియు విద్యాలయ సిబ్బంది యోగాసనాలు వేశారు.ఇందులో భాగంగా యోగా గొప్పతనాన్ని గురించి విద్యాలయ వైస్ ప్రిన్సిపాల్ పార్థీవులు తన ఉపన్యాసం ద్వారా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో విద్యాలయ ప్రిన్సిపాల్ ఆజాద్ హుస్సేన్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు విద్యాలయానికి సంబంధించిన ప్రతి ఒక్కరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## వాహనాలు తనిఖీ చేస్తున్న సీఐ కత్తి శ్రీనివాసులు



బంగారుపాలెం జూన్ 21 మనం న్యూస్ బెంగళూరు చెన్నై జాతర దారి హైవే బ్రిడ్జి సమీపున ఆదివారం సాయంత్రం వాహనాలను బంగారుపాలెం సీఐ కత్తి శ్రీనివాసులు వారి సిబ్బందితో పాటు తనిఖీలు నిర్వహించారు. ఈ తనికెల్లో దాదాపు 20 వాహనాలు తనిఖీ చేయక ఇందులో భాగముగా వాహనదారులకు 4,500 రూపాయలు రికార్డులు సక్రమంగా లేకపోవడంతో వారికి పైన వేశామని అన్నారు. వాహందారులకు రోడ్డు పద్ధతులపై అవగాహన కల్పించారు. వాహనదారులు నిదానంగా వెళ్లి విధముగా వాహనదారులు ప్రతి ఒక్కరు డ్రైవర్లు కు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పలువురు పోలీసులు పాల్గొన్నారు

## నవోదయ ప్రవేశ పరీక్షలో 'విశ్వం' విద్యార్థి,డి. బద్రీనాథ్ ప్రతిభ.



సత్యవేడు, జూన్ 21,మనం న్యూస్:వ రదయ్యపాలెం మండలానికి చెందిన డి. బద్రీనాథ్ (ఏఎస్ఐ దొడ్డి వెంకటరమణ కుమారుడు)జాతీయ స్థాయి నవోదయ విద్యాలయాల ప్రవేశ పరీక్ష ఫలితాల్లో తిరుపతికి చెందిన విద్యార్థి డి. బద్రీనాథ్ ఘన విజయం సాధించి, సీటు కైవసం చేసుకున్నారు. స్థానిక తిరుపతిలోని ప్రముఖ విద్యాసంస్థ 'విశ్వం స్కూల్' లో చదువుతున్న బద్రీనాథ్, 2026 నవోదయ ఫలితాల్లో అత్యుత్తమ మార్కులతో ఈ ఘనత సాధించారు.ఈ విద్యార్థి తండ్రి దొడ్డి వెంకటరమణ అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్నారు. నవోదయ లాంటి ప్రతిష్టాత్మక సంస్థలో సీటు సాధించడం పట్ల విద్యార్థి తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.విద్యార్థి సాధించిన ఈ విజయంపై విశ్వం విద్యాసంస్థల యాజమాన్యం మరియు అధ్యాపక బృందం హర్షం వ్యక్తం చేసింది. పాఠశాల ప్రతినిధులు మాట్లాడుతూ.. విద్యార్థి బద్రీనాథ్ మొదటి నుండి చదువులో ఎంతో ప్రతిభ కనబరిచేవాడని, క్రమశిక్షణ, ఉపాధ్యాయుల సరైన మార్గదర్శకత్వం వల్లే ఈ సీటు సాధించగలిగాడని కొనియాడారు. బద్రీనాథ్‌ను విద్యాసంస్థల అధినేతలు ప్రత్యేకంగా అభినందించి, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

## కిలారి సురేష్ నాయుడు కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం.

సత్యవేడు, జూన్ 21,మనం న్యూస్. వరదయ్యపాలెం మండలం చిలమత్తూరు గ్రామపంచాయతీ కి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త టిడిపి సీనియర్ నాయకులు కిలారి సురేష్ నాయుడు తండ్రి మాజీ విఆర్ఓ కిలారి జగన్నాథం నాయుడు అనారోగ్య కారణంతో శుక్రవారం ఆయన నివాసంలో తుది శ్వాస విడిచారుసమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే కోనేటి అధిములం సురేష్ నాయుడు కుటుంబ సభ్యులను ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా మాజీ వీఆర్ఓ కిలారి జగన్నాధం నాయుడు మరణం తీరనిలోటని ఎమ్మెల్యే అన్నారు. అనంతరం అయన చిత్రపటానికి పూలమాలవేసి తన ప్రగాఢ సంతాపం తెలిపారు.